76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21



యువతరం, యువగళం, కొత్త యుగం, కొత్త విశ్వాసంతో
ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్న
వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి సుభాభినందనలు.
- యాసిర్ ఖాన్ సర్వీసెస్, రాయపూడి (అమరావతి)
94401 47438

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపీ ముఖ్యమంత్రిగా
ప్రమాణ స్వీకారం చేయబోతున్న
వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి
హార్ధిక శుభాకాంక్షలు
- 'రాజధాని వార్తలు' స్టాఫ్,
ఎన్ఆర్ఐ మిత్రులు (అఫ్జల్, నవీన్)
రాయపూడి (అమరావతి)

అమరావతి సంపుటి : 4 సంచిక : 35, పేజీలు 4, వెల: రూ. 2.00 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక | సోమవారం 3 - ఆదివారం 9 జూన్, 2019
Amaravati Volume : 4 Issue : 35, Pages 4, Rate : 2.00 | ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY | Monday 3 - Sunday 9 June, 2019

SRM UNIVERSITY AP
Amaravati

Congratulations

SRM University - AP, Amaravati Congratulates the Young and Dynamic Hon'ble Chief Minister of Andhra Pradesh, Sri **Y.S. Jaganmohan Reddy** garu. We look forward to the pleasure of working together for the growth of Higher Education in Andhra Pradesh







Dr. P. Paarivendhar
Chancellor of SRM University



Dr. P. Sathyanarayanan
Founder President & Chairman of the Board



Dr. Jamshed Bharucha
Vice Chancellor, SRM University, AP



Prof D. Narayana Rao
Pro Vice Chancellor, SRM University, AP

SRM University – AP, Amaravati Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh – 522 502
www.srmap.edu.in 0863-23 43 000 / 1800-599-2233

# రాజధాని వార్తలు కలం

## ఆర్థిక క్రమశిక్షణ అవశ్యం


వైసీపీ అధినేత జగన్ ఈ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించి నిరాడంబరంగా పదవీ ప్రమాణం చేపట్టడం ప్రజలకు ఎంతో ఊరట నిస్తోంది. ఇదే నియమాన్ని మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అనుసరిస్తే రాష్ట్రం ఆర్థికంగా త్వరలో కోలుకుంటుందనడంలో సందేహం లేదు. ఐదేళ్లుగా చంద్రబాబు దుబారాను భరించి.. భరించి విసిగి వేసారి పోయిన రాష్ట్ర ప్రజలకు ఈ నిరాడంబర ప్రకటన సంతోషాన్ని నింపుతోంది. గత ఎన్నికల్లో అనుభవశాలినన్న పేరుతో ఎన్నికైన చంద్రబాబు ప్రజాధనాన్ని నిరాఘాటంగా దుబారా వరద ప్రవహింప చేశారు. 2014లో కొత్త రాష్ట్రం కోసం ఉద్యోగులు, వ్యాపారులు విరాళాలు ఇచ్చారు. ఇంతేకాకుండా హైదరాబాద్‌లోని ఆంధ్ర సచివాలయంలోనూ, అమరావతిలో కూడా నిలువెత్తు విరాళాల డబ్బాలు ఉంచారు. బడిపిల్లలు కూడా విరాళాలు తేవాలన్న జీవోను కోర్టు తప్పుపట్టడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. వర్చువల్ ఇమేజ్‌లో మీ పేరు కనిపిస్తుందంటూ నూతన రాజధాని కోసం ఇటుకలు కూడా అమ్మారు. విదేశీ విరాళాలకు లెక్కలేదు. ఇన్ని చేసినా లెక్కకు మించిన ఓవర్ డ్రాఫ్టులు తప్పలేదు. 2019 మే 23 నాటికి ఖజానాలో కాణీ లేకుండా చేసిన ఘనత 40 ఏళ్ల అనుభవ పాలకుడిదే అని చెప్పక తప్పదు. రూ. 16వేల కోట్ల లోటు బడ్జెట్‌తో విడిపోయిన కొత్తరాష్ట్రంలో మంత్రులు, ఉన్నతాధికారులు అనుచిత విదేశీయాత్రలు, రాజధాని నిర్మాణంకోసం లెక్కకు మించిన సింగపూర్, మలేషియా, జపాన్, చైనా, లండన్ యాత్రలతోపాటు అనేక దీక్షలతో రాష్ట్రాన్ని విజయవంతంగా దివాలా తీయించారు. గత ప్రభుత్వం మొత్తం ఫెస్ట్‌లు, ఈవెంట్లతో నడిచిపోయింది. వారం పదిరోజుల్లో అన్ని శాఖల ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయిస్తానని , ప్రజలకు నిజాలు తెలియాలన్నది తమ అభిమతంగా వైసీపీ అధినేత జగన్ తెలపడం ముదావహం.

కలవర పెడుతున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో జగన్ ప్రకటించిన నవరత్నాలు అమలుకు మరో రూ.60 వేల కోట్లు అవసర మవుతాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో దీని అమలు కష్ట సాధ్యమే.. అయితే ఈ స్థితిని ఎలా అధిగమిస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ గుర్తుంచుకోవాల్సిందేమంటే ఆరోగ్యశ్రీ పేరుతో ఎల్లకాలం ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రజా ధనం దారపోయడం కరెక్టుకాదు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి. పేదలు,మధ్య తరగతి ప్రజలు రోగాల బారిన పడి అప్పుల పాలవ్వకూడదంటే ప్రభుత్వం అత్యవసరంగా సర్వజన ఆసుపత్రులకు నిధులు కేటాయించాలి. అలాగే పేదల చదువు పేరుతో ప్రైవేటు విద్యా సంస్థలకు ఏటా వేల కోట్లు రీయింబర్స్‌మెంట్ పేరుతో చెల్లించడం సరికాదు. ప్రభుత్వమే కాలేజీలు ఏర్పాటు చేసి పేదలకు ఉన్నత, సాంకేతిక విద్య అందించాలి. గత ప్రభుత్వ హయాంలో బాకీ ఉన్న విద్యుత్ బిల్లులను తెలంగాణ ప్రభుత్వం చెల్లిస్తాననడం ఆనంద దాయకం. అయితే రూ.2.50 లక్షల కోట్ల అప్పులను, ఏడాది వడ్డీ రూ. 20 వేల కోట్లను కట్టడం, నవరత్నాలను అమలు చేయడం కొత్త ప్రభుత్వానికి కత్తిమీద సాములాంటిదని చెప్పక తప్పదు. ఈ పరిస్థితుల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ బలపడకుండా ఎంత వరకు సాయం చేస్తుందనేది ప్రశ్నార్థకమే..

అయితే శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలని పెద్దలన్నారు. అదీ లేకుంటే కలియుగ ప్రత్యక్ష దైవం, ఆపదమొక్కుల వాడు ఆ శ్రీ వెంకటేశ్వరుడి నగదును రాష్ట్ర ప్రభుత్వం నామ మాత్రపు వడ్డీకి అప్పుగా తీసుకొని రాష్ట్రాన్ని చక్కదిద్ద వచ్చేమో ఆలోచించాలి..

### శుభోదయం
### నాయకత్వం అంటే అధికారం కాదు.. అదొక బృహత్తర బాధ్యత




## మహిళా ఎంపీలు 78 మంది

**న్యూఢిల్లీ:** తాజాగా జరిగిన 17వ లోక్‌సభ ఎన్నికల్లో మహిళా ఎంపీల సంఖ్య 78గా ఉంది. అంటే మొత్తం లోక్‌సభ ఎంపీల్లో మహిళల సంఖ్య దాదాపు 14 శాతం. 16వ లోక్‌సభలో మహిళా ఎంపీల సంఖ్య 62 మాత్రమే కాగా, ప్రస్తుతం అది 78కి పెరిగింది. అయినప్పటికీ ఇతర దేశాలతో పోలిస్తే ఇది అతి స్వల్పం. రువాండా చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం 61 శాతం ఉండగా, దక్షిణాఫ్రికాలో చట్టసభల్లో 43 శాతం మంది, యూకేలో పార్లమెంటులోనూ 32 శాతం మంది మహిళలు ఉన్నారు. అమెరికాలో 24 శాతం, బంగ్లాదేశ్‌లో 21 శాతం మంది మహిళా ప్రజా ప్రతినిధులు ఉన్నారు. 130 కోట్ల జనాభాలో సగం మంది మహిళలు ఉన్న దేశంలో 14 శాతం మాత్రమే ఎంపీలుండటం విచారకరం.

## టీడీపీ శాసన సభా పక్షం నేతగా చంద్రబాబు ఎన్నిక

**పార్టీ ఓటమి, భవిష్యత్తు కార్యాచరణపైనా చర్చ**



**రాజధాని వార్తలు, అమరావతి :** తెలుగుదేశం పార్టీ శాసనసభా పక్షం నేతగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికయ్యారు. ఈరోజు ఉండవల్లిలోని చంద్రబాబు నివాస గృహంలో జరిగిన టీడీపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు ఏకవాక్య తీర్మానంతో బాబును ఎన్నుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం, 23 సీట్లకే టీడీపీ పరిమితం కావడం కారణంగా శాసన సభా పక్షం నేతగా చంద్రబాబు ఉండక పోవచ్చునన్న ఊహాగానాలు చెరేగాయి. ఈ ఊహాగానాలకు నిన్ననే పార్టీ వర్గాలు తెరదించాయి. ఈరోజు ఎన్నిక కూడా పూర్తికావడంతో ఈ ఊహాగానాలకు తెరపడినట్టే. కాగా, టీడీఎల్పీ సమావేశంలో సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణాలు, భవిష్యత్తు కార్యాచరణపైనా చర్చించారు. రేపు విజయవాడ మున్సిపల్ స్టేడియంలో జరిగే జగన్ ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్లాలా?వద్దా? అన్న అంశంపైనా చర్చిస్తున్నారు.

# బుక్ ప్రకారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం

**రాజధాని వార్తలు, విజయవాడ :** నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారం అనేది పూర్తిగా 'బుక్' ప్రకారం నిర్వహించాల్సిన ప్రోటోకాల్ అంశం. అది సాధారణంగా ప్రొటోకాల్ ప్రకారం జరిగిపోవాల్సిన అధికారిక ప్రక్రియ. గవర్నర్ సమక్షంలో నిరాడంబరంగా జరిగిపోయే ప్రక్రియ. ఎన్టీఆర్ మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం జరిగే సమయంలో అది రాజ్ భవన్ నుంచి లాల్ బహదూర్ స్టేడియంలోకి వచ్చింది. వైఎస్ రాజశేఖర రెడ్డి ఆ ఆనవాయితీని కొనసాగించారు. ఇప్పుడు అది పూర్తిగా ఎన్నికైన ప్రభుత్వ ఇష్టంగా మారింది.

అయితే, రోహిణి కార్తె ఎండలు, నిర్వహణలో సాధ్యాసాధ్యాలు, వీలైనంతలో జనజీవనానికి ఇబ్బందులు లేకుండా చూడడం అవసరం. అయినా ప్రతిదానిలో కాలానుగుణంగా మార్పులు సహజం, కానీ ఒక 'ప్రోటోకాల్' సంప్రదాయానికి ఇవ్వవలసిన గౌరవప్రపత్తులు ఎన్నికైన పార్టీలు ఇచ్చినప్పుడే, అధికార యంత్రాంగం వాటి స్థాయిని కాపాడగలుగుతాయి. అందువల్ల ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఆపడమే కాకుండా, కాలక్రమంలో పౌరసమాజ ప్రమాణాలు కొనసాగుతాయి. ముఖ్యమంత్రి ప్రభుత్వ ప్రమాణ స్వీకారం తర్వాత తన కార్యాలయం నుంచి కూడా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి, తమ ప్రభుత్వ ప్రాధాన్యాలను తెలియచేస్తూ, పైసా ఖర్చు లేకుండా రేడియో, దూరదర్శన్ వంటి అధికారిక మీడియా ద్వారా ప్రసంగించవచ్చు. ఇప్పుడున్న వెబ్ క్యాస్టింగ్ టెక్నాలజీతో దాన్ని ప్రజలు తాము ఉన్న చోటు నుంచి ఎక్కడికీ వెళ్ళకుండానే, తమ స్మార్ట్ ఫోన్లలో చూడవచ్చు. మనం మాట్లాడే దానిలో విషయం ఉన్నప్పుడు, అది ఎంత చిన్న సందేశం అయినా విలువైనదే అవుతుంది.

**నగరానికి ప్రముఖులు**

వైఎస్ జగన్ తన ప్రమాణ స్వీకారానికి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు, సీపీఐ ప్రధాన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణలు రానున్నారు. సినీ నటుడు చిరంజీవి, కాంగ్రెస్ నేత కేవీపీ రామచంద్రరావులను కూడా ఫోన్ చేసి ఆహ్వానించారు. మంగళవారం టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడికి ఫోన్ చేసిన వైఎస్ జగన్ తన ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానించిన సంగతి తెలిసిందే. గురువారం మధ్యాహ్నం 12.23 గంటల ముహూర్తానికి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణం చేస్తారు.

# రాష్ట్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చండి

**ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొ.వైస్‌ఛాన్సలర్ డాక్టర్.డి.నారాయణరావు**



**రాజధాని వార్తలు, అమరావతి :** నూతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చి దిద్దాలని ఎస్ఆర్ఎం ప్రొ. వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.నారాయణరావు కోరారు. **2030 నాటికి విద్యాపరంగా దేశంలోనే అగ్రగామిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు.** నాణ్యమైన ఉన్నత విద్యకోసం ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తే రాష్ట్రం ముందంజలో ఉంటుందని,ఇందుకోసం విద్యావేత్తలతో సమాలోచనలు చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నీ కొన్నేళ్ళుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, వర్సిటీల్లోని 50 శాతం బోధన,బోధనేతర సిబ్బంది ఖాళీలున్నాయన్నారు. తక్షణమే వీటిని భర్తీ చేసి, పరిశోధనా విభాగాలకు తగిన ఆర్థిక నిధులు కేటాయించాలన్నారు. పారిశ్రామిక రంగాల్లో ఉపాధి పొందేందుకు యువతకు వృత్తి నైపుణ్యం పెంపొందించాలని, ఉద్యోగాలు కల్పించే నూతన వృత్తి విద్యాకోర్సులను కళాశాలల్లో ప్రవేశపెట్టాలని నారాయణరావు కోరారు.

# చంద్రబాబు హయాంలో అట్టహాసంగా ఏర్పాట్లు

**రాజధాని వార్తలు, అమరావతి :** గత ముఖ్యమంత్రి చంద్రబాబు జూన్ 8 సాయంత్రం 6-7 గంటల మధ్య ఐదు లక్షలమంది మధ్య ముఖ్యమంత్రి పదవీ ప్రమాణ స్వీకారం చేయాలనుకున్నారు. ఇందుకోసం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న స్థలంలో తగిన ఏర్పాట్లు చేయాలి అని పార్టీ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి సమాచారం అందింది. అలంకరణతో వేదిక, రాజ్‌భవన్ సిబ్బంది పర్యవేక్షణలో ఏర్పాట్లు, ప్రోటోకాల్ మేరకు ప్రభుత్వ అతిథులకు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు, రవాణా, సీటింగ్ ఏర్పాట్లు, రాత్రి బస, భోజన ఏర్పాట్లు, రాకపోకలు, భద్రత, మైదానం అంతా బారికేడింగ్, కుర్చీలు, పార్కింగ్ ఏర్పాట్లు, మైక్, లైటింగ్, ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాట్లు, మీడియా ఎన్‌క్లోజర్, ఇంటర్‌నెట్, మండువేసవి కావడంతో మంచినీళ్ళ ఏర్పాటు, సభ ముగిశాక బాణాసంచా కాల్చడం... ఇటువంటివి ఇంకా ఎన్నో అప్పట్లో ప్రభుత్వం ఏర్పాటు చేయవలసి వచ్చింది.సభా వేదిక కోల్‌కతా-చెన్నైజాతీయ రహదారి పక్కన ఉండడంతో కృష్ణా జిల్లాలో హనుమాన్ జంక్షన్ వద్ద, గుంటూరు జిల్లాలో చిలకలూరిపేట వద్ద నుంచి హైవేపై ట్రాఫిక్ మళ్ళించారు.

**ప్రభుత్వ, పార్టీ అతిథులు**

అప్పట్లో కేంద్రంలోని ఎన్డీఏ కూటమిలో టీడీపీ భాగస్వామి కావడంతో, చంద్రబాబు ఆహ్వానంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మినహా మిగతా కేంద్ర మంత్రి మండలిలో ఒకరిద్దరు మినహా అందరూ ప్రభుత్వ



అతిథులుగా వచ్చారు. ఇక ప్రభుత్వంలో లేని అద్వానీ, మురళీ మనోహర్ జోషి వంటి సీనియర్లు వారికి అదనం. వీరు కాకుండా ఢిల్లీ నుంచి నేషనల్ మీడియాను కూడా ప్రభుత్వం పిలిపించింది. వీరంతా రెండు ప్రత్యేక విమానాల్లో గన్నవరం వచ్చి, అక్కడి నుంచి ఏసీ బస్సుల్లో వేదిక వద్దకు వచ్చి వెళ్లారు.ఈ పని సజావుగా పూర్తి చేయడానికే అధికారులు అష్టకష్టాలు పడ్డారు. వేదిక వద్ద ఉక్కపోతకు ప్రత్యేక ఎన్‌క్లోజర్లలో కూర్చున్న అతిథులు ఏసీలు ఉన్నప్పటికీ దుంపలు

**అధికారుల ఇబ్బందులు**

ఉడికినట్టు ఉడికిపోయారు. మీడియా ఎన్‌క్లోజర్లో ముందుగా నిల్వ ఉంచిన నీళ్ళ బాటిళ్లు సభ మధ్యలోనే అయిపోతే, వేదిక పక్కన ఉన్న నీళ్ళ బాటిళ్లను వారికి చేర్చడం సాధ్యం కాలేదు.ఒక దశలో 'క్రౌడ్ మేనేజ్‌మెంట్' సాధ్యంకాక పోలీస్ అధికారులు నిస్సహాయులయ్యారు. ఎలాగోలా సభ ముగిశాక, పోలీస్ పైలెట్ ఉన్న ప్రోటోకాల్ వాహనాలు మాత్రం అక్కణ్ణించి బయట పడగలిగితే, మిగిలినవి 15 కి.మీ. దూరంలో ఉన్న విజయవాడ, గుంటూరు చేరడానికి అర్ధరాత్రి దాటింది! ఇక ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారి సంగతి చెప్పనక్కరలేదు. వేదిక నిర్మాణ పనులు మే నెల మూడో వారంలో 42- 44 డిగ్రీల ఎండల్లో మొదలైనప్పుడు స్థానికులు ముందుకు రాకపోతే, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు తమిళనాడు, ఒడిశా నుంచి లేబర్‌ను తీసుకురావాల్సి వచ్చింది. ఆ మైదానంలో తీవ్రమైన ఎండలో వాళ్ళు ఐరన్ పైప్స్ కోసి వెల్డింగ్ చేస్తూ వేదిక నిర్మించారు. ఆ వేడిలో పనిచేయడానికి పనివాళ్ళ దొరక్క ప్రతిదానికీ ప్రభుత్వం అదనంగా చెల్లించాల్సి వచ్చింది. సభ ముగిశాక, పులిహోర పొట్లాలు, నీళ్ళ బాటిళ్లు చెత్త శుభ్రం చేయడానికి వారాలు పట్టింది. ఇక దారి పొడవునా పడేసిన వాటి సంగతి అంతే! రాకపోకల్లో రోడ్డు ప్రమాదాలు వీటికి అదనం. ఈ సారి సింపుల్‌గా ప్రహసనం ముగియడం ప్రజలకు ఆనందాన్ని ఇచ్చింది.

# గుంటూరు, కృష్ణా జిల్లాల విజేతలు

## గుంటూరు జిల్లా

ఎంపీ



లావు కృష్ణదేవరాయలు నరసరావుపేట (వైసీపీ) మెజారిటీ : 1,53,978

నందిగం సురేష్ బాపట్ల (వైసీపీ) మెజారిటీ :16,065

తెదేపా అభ్యర్థి, గల్లా జయదేవ్ (టీడీపీ) మెజారిటీ : 4,205



ఎన్.శంకర్‌రావు పెదకూరపాడు(వైసీపీ) మెజారిటీ :14,104

ఆళ్ళ రామకృష్ణారెడ్డి మంగళగిరి (వైసీపీ) మెజారిటీ: 5,337

డా॥ఉండవల్లి శ్రీదేవి తాడికొండ (వైసీపీ) మెజారిటీ:4,433

కిలారి రోశయ్య పొన్నూరు (వైసీపీ) మెజారిటీ:1,112



మేరుగు నాగార్జున వేమూరు (వైసీపీ) మెజారిటీ :9,999

అన్నాబత్తునిశివకుమార్ తెనాలి (వైసీపీ) మెజారిటీ :17,649

కోన రఘుపతి బాపట్ల (వైసీపీ) మెజారిటీ:15,199

మేకతోటి సుచరిత ప్రత్తిపాడు (వైసీపీ) మెజారిటీ:7,398




షేక్ మహ్మద్‌ముస్తాఫా గుంటూరు (వైసీపీ) మెజారిటీ:4,289

వి.రజిని చిలకలూరిపేట(వైసీపీ) మెజారిటీ :8,301

గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నరసరావుపేట(వైసీపీ) మెజారిటీ : 32,277

అంబటి రాంబాబు సత్తెనపల్లి (వైసీపీ) మెజారిటీ :20,876



బొల్లాబ్రహ్మనాయుడు వినుకొండ (వైసీపీ) మెజారిటీ:28,628

కాసు మహేశ్‌రెడ్డి గురజాల (వైసీపీ) మెజారిటీ:28,613

పిన్నెల్లిరామకృష్ణారెడ్డి మాచర్ల (వైసీపీ) మెజారిటీ:21,918

మద్దాలి గిరి గుంటూరు(వైసీపీ) మెజారిటీ:4,289

అనగాని సత్యప్రసాద్ రేపల్లె (వైసీపీ) మెజారిటీ:11,555

## కృష్ణా జిల్లా

ఎంపీ



కేసినేని నాని (టీడీపీ) విజయవాడ మెజారిటీ :8,726

బాలశౌరి (వైఎస్సార్‌సీపీ) మచిలీపట్నం మెజారిటీ :6,141



జోగి రమేష్ పెడన (వైసీపీ) మెజారిటీ:7,839

పేర్ని నాని (వైసీపీ) మచిలీపట్నం మెజారిటీ:5,851

సింహాద్రి రమేశ్‌బాబు అవనిగడ్డ (వైసీపీ) మెజారిటీ:20,725

కె.అనిల్ కుమార్ పామర్రు (వైసీపీ) మెజారిటీ:30,873



కె.పార్థసారథి పెనమలూరు(వైసీపీ) మెజారిటీ:11,315

వెల్లంపల్లి. శ్రీనివాస్ విజయవాడ (వైసీపీ) మెజారిటీ:7,671

మల్లాది విష్ణు విజయవాడ(సె)(వైసీపీ) మెజారిటీ:25

వి. కృష్ణప్రసాద్ మైలవరం (వైసీపీ) మెజారిటీ:12,653



యం.జగన్మోహన్‌రావు నందిగామ (వైసీపీ) మెజారిటీ:10,881

ఎస్.ఉదయ భాను జగ్గయ్యపేట(వైసీపీ) మెజారిటీ:4,778

డి.నాగేశ్వరరావు కైకలూరు (వైసీపీ) మెజారిటీ:9,357

ఎం ప్రతాప్‌అప్పారావు నూజివీడు (వైసీపీ) మెజారిటీ: 16,210



కొడాలి నాని గుడివాడ (వైసీపీ) మెజారిటీ:19,479

రక్షణ నిధి తిరువూరు (వైసీపీ) మెజారిటీ:10,835

గద్దె రామ్మోహన్‌రావు విజయవాడ(వెస్ట్) మెజారిటీ:15,164 టీడీపీ

వల్లభనేని వంశీ గన్నవరం మెజారిటీ:8,38 (టీడీపీ)

# చారిత్రక తప్పిదాలు వారి సొంతం



దేశంలో ప్రస్తుత పరిస్థితికి కమ్యూనిస్టులే కారణం అని చెప్పక తప్పదు. సిద్ధాంతాల పేరుతో చీలికలు పేలికలైన కామ్రేడ్లు ముందు చూపును కోల్పాయారు. **త్యాగాలతో ప్రజల్లోకి దూసుకెళ్లిన తరతరాల వారసత్వం కలిగి కమ్యూనిస్టులు కష్టపడటం మానేసి సుఖంగా అధికారం చేపట్టాలన్న యావతో సినిమా నాయకుల వెంట పడి తమను తామే అవమానించుకున్నారు.** దేశ,రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ వెనుకంజ వేస్తుంటే ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవాల్సిన ఎర్రజెండాలు దశాబ్దలపాటు దూరం అవ్వడమే కాకుండా బీజేపీ వంటి మితవాద సంస్థలకు అప్పనంగా అధికారాన్ని అప్పగించాయి. స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్‌తో సమానంగా అసెంబ్లీ,పార్లమెంటు స్థానాలు పంచుకున్న వారు ఇప్పుడు సోదిలోకి రాకుండా పోయారు. 2014లో లోకసభలో 10 సీట్లు ఉన్న కమ్యూనిస్టుల సంఖ్య 2019 నాటికి 5కు పడిపోయింది.ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో గత పోరాటాలు,త్యాగాలు గుర్తు చేసుకోవడం తప్ప, కామ్రెడ్లకు పనేమీ ఉండకపోవచ్చు.

బలమైన నాయకత్వం, పోరాట పటిమ, ప్రజల్లోకి దూసుకెళ్లే తత్వాన్ని కోల్పోతున్న కమ్యూనిస్టులు జ్యోతిబసు ఆధ్వర్యంలో 25 ఏళ్లపాటు పశ్చిమ బెంగాల్‌లో అధికారం చెలాయిస్తే, ప్రస్తుతం అక్కడ కేడర్ కనిపించడం లేదు. మమతాబెనర్జీ దాష్టికాల నుంచి వారిని రక్షించడంలో నాయకత్వం వెనకబడటంతో వారంతా ఒకప్పుడు బద్ధశత్రువులుగా, వర్గ వ్యతిరేకులుగా ముద్రపడ్డ బీజేపీలో చేరుతుండటం కమ్యూనిస్టుల ఘోర వైఫల్యానికి తార్కాణం. ఇక ఇంత పెద్ద దేశంలో ఒకే ఒకరాష్ట్రం కేరళలో ఆ పార్టీ పాలనలో ఉంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మిత్ర పక్షాలు (యూడీఎఫ్) విజయం సాధించి, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి సవాల్‌ను ముందుంచింది.

ఇక మన రాష్ట్ర పరిస్థితికి వస్తే జీవితంలో క్రమ శిక్షణ, రాజకీయ **అవగాహన, వ్యక్తిత్వ వికాసం, ఏమాత్రం లేని పవన్ కల్యాణ్ వెనుక బడి కమ్యూనిస్టులు వారిని వారే అవమానించుకున్నారు.** తెలంగాణలో ఆంధ్ర ప్రజలను, ఆంధ్రలో తెలంగాణ నాయకత్వాన్ని, ఆడిపోసుకునే ఉత్తర కుమారుడికి ఊడిగం చేశారు. అంతేకాదు ఉత్తరాంధ్రలో కోస్తావాసులపై, కోస్తా జిల్లాల పర్యటనలో రాయలసీమ రౌడీయిజాన్ని సహించబోనంటూ ప్రకటనలు చేస్తూ, రాయలసీమకు వెళ్లి ఇంతమంది ముఖ్యమంత్రులను ఇచ్చిన **రాయలసీమకు ఏం ఇచ్చారని వారిని రెచ్చగొట్టే పవన్ నాల్కల ధోరణిపై ప్రశ్నించాల్సిన కమ్యూనిస్టులు గొర్రెల్లా ఆయన వెంటపడటం వారి ఉనికికే ప్రమాదం తెచ్చిపెట్టింది.** వాస్తవానికి సినిమా నటుడి వెనుక బడటమే కమ్యూనిస్టులకు నైతిక పరాజయం.. పవన్ కల్యాణ్ ప్రాపకం కోసం వెంట బడిన సమయాన్ని ప్రజల్లోకి వెళ్లటానికి కేటాయిస్తే ఖచ్చితంగా ఎన్నోకొన్ని సీట్లు వచ్చేవి.. అర్ధ దశాబ్దంపైగా చరిత్ర కలిగిన కమ్యూనిస్టులు యువతరం కోసం పవన్ కల్యాణ్ వెనుక పడ్డామని చెప్పుకోవడం అత్యంత అవమానం. ఎటువంటి చరిత్రలేని అరవింద కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీని ఎలా అధికారంలోకి తీసుకెళ్లారు.. ఎటువంటి చరిత్ర లేని సాధారణ మహిళ మమతా బెనర్జీ కమ్యూనిస్టు కంచుకోటను పగులగొట్టి రాజ్యాధికారం ఎలా చేజిక్కించుకున్నారన్నది కమ్యూనిస్టులు అవగతం చేసుకోవాలి. సత్తాలేనప్పుడే ప్రాపకం కోసం ఎగబడతారన్నది నిజం.. ఇప్పటికైనా ఆత్మ విమర్శ చేసుకొని సరికొత్త పంథాతో ప్రజా పోరాటాలు చేయకుంటే కమ్యూనిస్టులు కులసంఘాలు పెట్టుకునే పరిస్థితి వస్తుంది.

**- బోస్**

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులు

ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో భాగమైన కోస్తా, రాయలసీమ ప్రాంతాలు బ్రిటిషు వారి కాలంలో మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగా ఉండేవి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, 1950జనవరి 26 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున, మద్రాసు ప్రెసిడెన్సీ మద్రాసు రాష్ట్రంగా మారింది. 1953 అక్టోబర్ 1న కోస్తా, రాయలసీమ ప్రాంతాలను మద్రాసు రాష్ట్రం నుండి విడదీసి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పరచారు.

| | | |
|---|---|---|
| **టంగుటూరి ప్రకాశం పంతులు** | **1953 అక్టోబర్ 1** | **1954 నవంబర్ 15** |
| **బెజవాడ గోపాలరెడ్డి** | **1955 మార్చి 28** | **1956 నవంబర్ 1** |


**హైదరాబాదు రాష్ట్రం**

ప్రస్తుత తెలంగాణ ప్రాంతం, కర్ణాటక, మహారాష్ట్రలలోని కొన్ని ప్రాంతాలతో పాటు ఒకప్పుడు నిజాము సంస్థానంలో భాగంగా ఉండేది. స్వాతంత్ర్యం తరువాత, భారత ప్రభుత్వం నిజాము సంస్థానంపై జరిపిన పోలీసు చర్య తరువాత, ఈ ప్రాంతాలు హైదరాబాదు రాష్ట్రంగా ఏర్పడ్డాయి. 1956 నవంబర్ 1న హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, ఆంధ్ర రాష్ట్రంతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ను ఏర్పాటు చేసారు.

| | ప్రమాణ స్వీకారం చేసిన తేదీ | పదవికాలం ముగింపు |
|---|---|---|
| జనరల్ జె ఎన్ చౌదరి | 1948 సెప్టెంబర్ 17 | 1950 జనవరి 26 |
| ఎం కె వెల్లోడి | 1950 జనవరి 26 | 1952 మార్చి 6 |
| బూర్గుల రామకృష్ణారావు | 1952 మార్చి 6 | 1956 అక్టోబర్ 31 |
| **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు** | | |
| నీలం సంజీవరెడ్డి | 1956 నవంబర్ 1 | 1960 జనవరి 11 |
| దామోదరం సంజీవయ్య | 1960 జనవరి 11 | 1962 మార్చి 29 |
| నీలం సంజీవరెడ్డి | 1962 మార్చి 29 | 1964 ఫిబ్రవరి 29 |
| కాసు బ్రహ్మానంద రెడ్డి | 1964 ఫిబ్రవరి 29 | 1971 సెప్టెంబర్ 30 |
| పి.వి.నరసింహారావు | 1971 సెప్టెంబర్ 30 | 1973 జనవరి 10 |
| రాష్ట్రపతి పాలన | 1973 జనవరి 10 | 1973 డిసెంబర్ 10 |
| జలగం వెంగళరావు | 1973 డిసెంబర్ 10 | 1978 మార్చి 6 |
| డా.మర్రి చెన్నారెడ్డి | 1978 మార్చి 6 | 1980 అక్టోబరు 11 |
| టంగుటూరి అంజయ్య | 1980 అక్టోబరు 11 | 1982 ఫిబ్రవరి 24 |
| భవనం వెంకట్రామ రెడ్డి | 1982 ఫిబ్రవరి 24 | 1982 సెప్టెంబరు 20 |
| కోట్ల విజయభాస్కరరెడ్డి | 1982 సెప్టెంబరు 20 | 1983 జనవరి 9 |
| నందమూరి తారక రామారావు | 1983 జనవరి 9 | 1984 ఆగష్టు 16 |
| నాదెండ్ల భాస్కరరావు | 1984 ఆగష్టు 16 | 1984 సెప్టెంబర్ 16 |
| నందమూరి తారక రామారావు | 1984 సెప్టెంబర్ 16 | 1985 మార్చి 9 |
| నందమూరి తారక రామారావు | 1985 మార్చి 9 | 1989 డిసెంబరు 2 |
| డా.మర్రి చెన్నారెడ్డి | 1989 డిసెంబరు 3 | 1990 డిసెంబరు 17 |
| నేదురుమిల్లి జనార్ధనరెడ్డి | 1990 డిసెంబరు 17 | 1992 అక్టోబరు 9 |
| కోట్ల విజయభాస్కరరెడ్డి | 1992 అక్టోబరు 9 | 1994 డిసెంబరు 12 |
| నందమూరి తారక రామారావు | 1994 డిసెంబరు 12 | 1995 సెప్టెంబరు 1 |
| నారా చంద్రబాబునాయుడు | 1995 సెప్టెంబరు 1 | 2004 మే 14 |
| వై.యస్.రాజశేఖరరెడ్డి | 2004 మే 14 | 2009 సెప్టెంబరు 2 |
| కొణిజేటి రోశయ్య | 2009 సెప్టెంబరు 3 | 2010 నవంబరు 24 |
| నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి | 2010 నవంబరు 25 | 2014 ఫిబ్రవరి 28 |
| **రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్ర ప్రదేశ్** | | |
| నారా చంద్రబాబునాయుడు | 2014 జూన్ 8 | 2019 మే 30 |
| వై.యస్ జగన్ మోహన్ రెడ్డి | 2019 మే 30 | ప్రస్థుతం |

# కాంగ్రెస్ స్వయంకృతాపరాధం

రెండు పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఘోరపరాజయాన్ని మూటగట్టుకుంది. 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 44 స్థానాలు, ఇటీవల జరిగిన ఎన్నికల్లో 52 స్థానాల్లో మాత్రమే కాంగ్రెస్ విజయం సాధించింది.18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోవడంతో ప్రపంచ వ్యాప్తంగా విమర్శల పాలైంది. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా కాంగ్రెస్ తీవ్ర ఒత్తిడికి లోనవుతోంది. బీజేపీ ఏకఛత్రాధిపత్యానికి కాంగ్రెస్ కారణమని విదేశీ మీడియా విమర్శల జడివాన కురిపిస్తోంది. ఈ పరిస్థితికి బాధ్యత వహిస్తూ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శనివారం జరిగిన కాంగ్రెస్ అత్యున్నత నిర్ణాయక మండలి (సీడబ్ల్యూసీ) భేటీలో తన పదవికి రాజీనామా చేస్తానని భీష్మించుకున్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీనామాను వెనక్కితీసుకునే పరిస్థితి కనబడటం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.





**పతనానికి కారణం**

వాస్తవానికి కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో దేశంలో అభివృద్ధిని నమోదు చేసుకుంటూ ఎదుగుతున్న వేళ, యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియా గాంధీ తీసుకున్న నిరంకుశ నిర్ణయాలు, స్కామ్‌లు ఆ పార్టీకి శాపాలుగా మారాయి. **మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ విషయంలో ఆమె తీసుకున్న విభజన నిర్ణయం, అందుకు ఆమె చూపిన చట్టవ్యతిరేక దూకుడు దేశ ప్రజల దృష్టిలో కాంగ్రెస్‌ను విలన్‌గా నిలబెట్టాయి.** రాహుల్ గాంధీకి పట్టం గట్టాలన్న ఏకైక ధ్యేయంతో ఆమె తీసుకున్న నిర్ణయాలు వెగటు కలిగించి, ఆపార్టీని పతనం అంచున నిలబెట్టాయి.

నిజానికి మాజీ ప్రధాని ఇందిరా హయాం నుంచి కాంగ్రెస్‌కు దళితులు, ముస్లింమైనార్టీలు అండగా నిలిచాయి. అయితే దూసుకొస్తున్న మితవాద పార్టీలను లౌకికతత్వంతో ఎదుర్కోకుండా వారిని సంతృప్తి పరిచేందుకు మైనార్టీలను జైళ్లకు తరలించడం, పార్లమెంటుపై దాడి చేశారన్న ఆరోపణలను ఎదుర్కొంటున్న అఫ్జల్ మహ్మద్‌ను సరైన విచారణ లేకుండానే యూపీఏ హయాంలోని భారత ప్రభుత్వం ఆయనను ఉరితీయడం, ఆపై జరిగిన పరిణామాల్లో దేశవ్యాప్తంగా గుర్తింపు, గౌరవం ఉన్న ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అతని సోదరుడు అక్బరుద్దీన్ ఒవైసీలను జైల్లో పెట్టించడంతో అప్పటివరకు కంచుకోటగా ఉన్న ముస్లింలు దూరమయ్యారు.

**రాష్ట్రానికి సోనియా ద్రోహం**

అన్నింటికంటే ముఖ్యం ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి అవిభక్త రాష్ట్రం నుంచి 33 ఎంపీలను ఇచ్చినప్పటికీ ఆయన మరణం తర్వాత ఆయన కుమారుడు జగన్‌పై సోనియా ప్రదర్శించిన జులుం ఏపీ ప్రజలను తీవ్రంగా కలిచి వేసింది. తెలంగాణాలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అనుకున్న సమయంలో కేసీఆర్ పార్టీని విలీనం చేయకుండా పోటీ చేయడం సోనియాకు షాక్ ఇచ్చింది. దేశంలో ఏ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఇవ్వనటువంటి ప్రాధాన్యత నెహ్రూ కుటుంబానికి ఇచ్చి, అన్ని పథకాలకు ఇందిర, రాజీవ్‌ల పేరు పెట్టి వారికి సముచిత స్థానం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరెడ్డి కుటుంబానికి సోనియా చేసిన ద్రోహమే వెంటాడుతుందనడంలో సందేహం లేదు.

**- ఖాన్**

## ఏపీ ప్రొటెం స్పీకర్‌గా చంద్రబాబు ?

**రాజధాని వార్తలు,అమరావతి :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలతో కలుపుకుంటే మొత్తం 9సార్లు ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన ప్రొటెం స్పీకర్ అయ్యే అవకాశం ఉంది. అయితే ఆయన ప్రొటెం స్పీకర్‌గా ఉండేందుకు నిరాకరించిన పక్షంలో ఆ అవకాశం వైసీపీకి చెందిన ధర్మాన ప్రసాదరావు, టీడీపీకి చెందిన గంటా శ్రీనివాసరావు, కరణం బలరాం, గోరంట్ల బుచ్చయ్య చౌదరిల్లో ఒకరికి ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించే అవకాశం ఉంటుందని రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే చంద్రబాబు ప్రొటెం స్పీకర్‌గా ఉంటే ఓకే కానీ... ఆయన కాదంటే మాత్రం ధర్మాన వైపు జగన్ మొగ్గు చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తానికి మంత్రి, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన చంద్రబాబు... ప్రొటెం స్పీకర్‌గానూ వ్యవహరిస్తారా లేదా అన్నది చూడాలి.


## సాగర్ బోర్ వెల్స్ వారి శుభాకాంక్షలు ...

**నవ్యాంధ్ర ప్రదేశ్‌కు రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న ఐదు కోట్ల ఆంధ్రుల ఆశాజ్యోతి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక అభినందనలు.....**


**మంగళగిరి ఎమ్మెల్యే గా రెండోసారి ఘన విజయాన్ని నమోదు చేసిన ఆర్.కె.గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు**

**- మల్లవరపు రమేష్ బాబు**
**7981075683**


## ప్రియాంక ఆక్రోశం



ఓటమికి కారకులంతా ఇక్కడే ఉన్నారని,తన అన్నను ఏకాకిని చేశారని, ప్రధానిమోడీని రాఫెల్ కుంభకోణంలో విమర్శిస్తుండగా, ఎవరూ మద్దతుగా మాట్లాడలేదని, అలాగే కాంగ్రెస్ చేపట్టిన న్యాయ్ (దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఆర్థిక చేయూత)కు ప్రచారం కల్పించ లేదని ప్రియాంక పార్టీ నేతలపై ఆగ్రహం వెళ్లగక్కారు. ముగ్గురు సీనియర్ నేతలు పార్టీ ప్రయోజనాలను పణంగా పెట్టి, వద్దని చెబుతున్నా వారి కొడుకులను పోటీలోకి దింపారన్నారు. కొడుక్కి టికెట్ ఇవ్వకపోతే పార్టీకి రాజీనామా చేస్తానని పి.చిదంబరం బెదిరించారనీ, ముఖ్యమంత్రి కొడుక్కే టికెట్ ఇవ్వకపోతే ఎలా అని మధ్యప్రదేశ్ సీఎం కమల్‌నాథ్ మాట్లాడారనీ, ఇక రాజస్తాన్ సీఎం అశోక్ గెహ్లాట్ కూడా తన కొడుక్కి టికెట్ తెప్పించుకుని, ఆ నియోజకవర్గంలోనే ప్రచారం చేసి మిగతా ప్రాంతాలను ఆయన విస్మరించారని దీంతో పార్టీ పరిస్థితి దిగజారిందన్నారు. చిదంబరం, కమల్‌నాథ్ కుమారులు ఎన్నికల్లో గెలవగా, గెహ్లాట్ కొడుకు ఓటమి పాలైన విషయం తెలిసిందే..



# రాజధాని క్లాసిఫైడ్స్


**హోటల్స్**

**విజయవాడ**
నోవోటెల్
ఫోన్ : **0866 6688999**

**విజయవాడ**
గేట్ వే
ఫోన్ : **0866 6644444**

**విజయవాడ**
సదరన్ గ్రాండ్
ఫోన్ : **0866 6677777**

**మల్కాపురం**
స్వాగత్ మెస్ - ప్యూర్ వెజిటేరియన్
ఫోన్ : **90329 58580**

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ **9848021898**

**ఇతరములు**

**విజయవాడ బెంజ్ సర్కిల్**
మీటింగ్ హాల్
ఫోన్ : **76809 94755**

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) టైలర్స్
ఫోన్ : **9440307123**

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : **9553023388**

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రేడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : **9640811333**

**రెంటల్స్**

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : **9440662699**

**విజయవాడ**
విజయవాడ బెంజ్ సెంటర్ దగ్గరలో పార్కింగ్ వసతిగల 1 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : **76809 94755**

**హస్పటల్స్**

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : **9177219900**

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : **9849122788**

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి డా॥ రెహమాన్
**ఫోన్ : 0866-2475087**

**షాప్స్**

**తుళ్ళూరు**
రేమాండ్స్ టైలర్స్
ఫోన్ : **9492470426**

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : **9985853188**

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : **9848407935**

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : **9581500500**


**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :**9247171083**

**అమరావతి**


**నీరుకొండ**
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : **0863 2343000**

**ఐనవోలు**
విఐటీ యూనవర్సిటీ
**0863 2370444**





# భలే మంచి రోజు




రాష్ట్ర ప్రజలంతా ఏరికోరి ఎన్నుకున్న తమ ప్రియతమ నాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారోత్సవం జరిగే ఈ గురువారం అత్యంత ప్రత్యేకమైనది. ఆయన అభిమానులంతా ఈ రోజు కోసం ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్నారు. వాస్తవానికి ఇది పదేళ్ల క్రిందటే సాకారమవ్వాల్సి ఉన్నప్పటికీ, అప్పటి యూపీఏ ప్రభుత్వం, ఇప్పటి తాజా ప్రతిపక్షం పదేళ్లపాటు అనేక అడ్డంకులు కల్పిస్తూ వచ్చింది. ఇందుకోసం వారు తమ శక్తియుక్తులన్నింటినీ ధారపోశారు. అయితే ఎల్లకాలం తమ ఆటలు సాగుతాయనుకోవడం వారి భ్రమగానే ముగిసింది. ఉదయించే సూర్యుడిని, ప్రమాదాలను, అవమానాలను, అవహేళనలను అధిగమిస్తూ ముందుకు సాగుతున్న నాయకుడిని ఆపడం ఎవరితరం కాదని, ఎల్లప్పుడూ గుర్తు చేసే రోజుగా 2019 మే 30 చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతోంది.

## అతిపెద్ద కుటుంబంలో సంతోష సంబరాలు

నల్లకాలువ వద్ద ప్రకటించినట్లుగా తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఇచ్చిన అతి పెద్ద కుటుంబంతో గురువారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో వైఎస్ జగన్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్నారు. తండ్రి మరణం తర్వాత ఆర్థిక, క్విడ్‌ప్రోకు పాల్పడ్డారన్న కేసులతో పదేళ్లుగా తిరుగుతూ వైఎస్ కుటుంబం అంతా ఒకేసారి కలసి కూర్చున్న సమయాలు చాలా అరుదుగా ఉన్నాయి. పాదయాత్ర చేపట్టినప్పుడు ప్రతి శుక్రవారం హాజరయ్యే కేసుల నుంచి మినహాయింపు నివ్వాలన్న జగన్ విజ్ఞాపనను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎకసెక్కాలు చేస్తూ, ఒకరోజు విశ్రాంతిగా ఉంటుంది హాజరవ్వండి అని బదులిచ్చింది. చట్టానికి కట్టుబడే వ్యక్తిగా 3,648 కిమీ జగన్ పాదయాత్రలో కూడా ప్రతి శుక్రవారం ఈడీ కేసులో హాజరవుతూనే వచ్చారు. పదేళ్ల జీవితం కోర్టులు, వీధుల్లో జరిగిపోగా, మొదటిసారిగా ఆయన ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రజల సమక్షంలో కుటుంబం సభ్యులు తల్లి విజయలక్ష్మి, చెల్లి షర్మిల, భార్య భారతి, కుమార్తెలు వర్ష, హర్ష మధ్య జరుపుకుంటున్నారు.



ప్రమాణ స్వీకారానికి ముస్తాబవుతున్న ఇందిరా గాంధీ స్టేడియం

## నిరాడంబరంగా ఏర్పాట్లు

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి జనం వెల్లువలా పోటెత్తే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. వేదికపై తొలుత వైఎస్ జగన్‌తో రాష్ట్ర ముఖ్యమంత్రిగా గవర్నర్ నరసింహన్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం వైఎస్ జగన్ ముఖ్యమంత్రి హోదాలో ప్రజల నుద్దేశించి తొలి ప్రసంగం చేస్తారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఘన విజయం చేకూర్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలపడంతోపాటు తాను అందించాలనుకుంటున్న సుపరిపాలన ఎలా ఉంటుందనే విషయాన్ని ఆయన వివరిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు తీరును కూడా వెల్లడిస్తారు. కేంద్ర ప్రభుత్వంతో ఉండబోయే సంబంధాలపై కూడా ప్రసంగిస్తారు. ఆర్థిక భారం, ఆర్భాటానికి తావు లేకుండా తక్కువ ఖర్చుతో ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లు చేయాలని జగన్ ఇప్పటికే అధికార యంత్రాంగాన్ని కోరారు.

## మజ్జిగ ప్యాకెట్లు, లస్సీ, మంచినీరు

ఎండల తీవ్రత దృష్ట్యా ప్రమాణ స్వీకారోత్సవ వేదిక ప్రాంగణంలో తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. 2 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, లక్ష లస్సీ ప్యాకెట్లు, 3 లక్షల మంచినీటి పాకెట్లను సిద్ధం చేస్తున్నారు. 25,000 నుంచి 35,000 మంది సామర్థ్యం కలిగిన ఇందిరాగాంధీ స్టేడియంలో కార్యక్రమాన్ని వీక్షించే వారి కోసం పైభాగంలో 20 గ్యాలరీలు, కింది భాగంలో వేదిక వద్ద 15 గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి గ్యాలరీకి ఒక తహశీల్దారును ఇన్‌చార్జిగా నియమించారు.

## తెలుగు నేలపై యువ సీఎం

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రెండున్నర దశాబ్దాల తరువాత ఓ యువ నాయకుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించనున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి (46) రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించబోతున్నారు. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుంటున్న నాలుగో పిన్న వయస్కుడు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్ర చరిత్రలో నలభయ్యో పడిలో ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకుంటున్న మూడో ముఖ్యమంత్రి కూడా జగన్మోహన్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి 43 ఏళ్ళ వయసులో 1956లో ఆ పదవిని చేపట్టారు. ఆ తరువాత 1962లో దామోదరం సంజీవయ్య రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా రెండేళ్ల పాటు కొనసాగారు. ఆ పదవిని చేపట్టినప్పుడు దామోదరం సంజీవయ్య వయసు 39 సంవత్సరాలు. ఆ తరువాత 1995లో నారా చంద్రబాబు నాయుడు 45ఏళ్ల వయసులో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఇప్పటిదాకా ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో అతి చిన్న వయసులో సీఎం పదవిలో కొనసాగింది మాత్రం దామోదరం సంజీవయ్యే. వాస్తవానికి వైఎస్ రాజశేఖర రెడ్డి హఠాన్మరణం తర్వాత అప్పటి ఎమ్మెల్యేలు, మంత్రులు అభీష్టం మేరకు వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయి ఉంటే 37 ఏళ్ల వయస్సుకే ముఖ్యమంత్రి అయిన అతిపిన్న వయస్కుడిగా రికార్డు సాధించేవారు. తెలుగుదేశం పార్టీ ప్రతి ఎన్నికలకూ ఎవరో ఒకరితో పొత్తు పెట్టుకుంది. ఆ పార్టీ చరిత్రలోనే తొలిసారి పొత్తులేకుండా పోటీ చేసింది ఈసారి ఎన్నికల్లోనే.

## ఒకే ఒక్కడు

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు ఎందరో నాయకులు ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటికి వారి వారసులు మాత్రం అంతంతగానే రాణించారు. నీలం సంజీవరెడ్డి తనయుడు డాక్టర్ స్థిరపడగా, కాసు బ్రహ్మానందరెడ్డి రాజకీయవారసుడు మంత్రి స్థాయికే పరిమితమయ్యారు. అసామాన్య ప్రజ్ఞాపాటవాలు ఉన్న మర్రి చెన్నారెడ్డి ఎమ్మెల్యేగా నెగ్గడానికి కూడా వీలులేకుండా తెలంగాణ కాంగ్రెస్ టికెట్ నిరాకరించింది. రాజకీయ చాణక్యుడు పీవీ నర్సింహారావు వారసులు పెద్దగా రాజకీయాల్లో రాణించ లేకపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండుసార్లు తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్టీఆర్‌కు రెండు సార్లు అవకాశం ఇచ్చిన కోట్ల విజయ భాస్కరరెడ్డి తనయుడు ఇటీవల టీడీపీలో చేరి పూర్తిగా వైఫల్యం చెందారు. నేదురు మిల్లి జనార్ధన్ వారసులు రాజకీయాల్లోకి రాలేదు. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేసి 9 నెలల్లో ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ఎన్టీఆర్ వారసులు లెక్కకు ఎక్కువ మందే ఉన్నా.. వారసత్వాన్ని మాత్రం అందిపుచ్చుకోలేక పోయారు. తండ్రి హఠాన్మరణం తర్వాత ఆ బాధకు తల్లడిల్లి అనేకమంది మృతి చెందడంపై ఇంటికి, రాష్ట్రానికి పెద్దను కోల్పోయిన బాధ ఎలా ఉంటుందో అనుభవ పూర్వకంగా తెలుసుకున్న జగన్ వారిని ఓదార్చడానికి వస్తాననడం కాంగ్రెస్ అధిష్టానికి కంటగింపుగా మారడం, వారికి వ్యతిరేకంగా ఓదార్పు యాత్ర చేపట్టడంతో అక్రమార్జన కేసులతోపాటు అనేక కేసులు బదలాయించి 16 నెలలు జైల్లో ఉంచడమే కాకుండా అనేక ప్రతికూల పరిస్థితులు కల్పించినప్పటికీ జగన్‌ను ప్రజానాయకుడిగా ఎదగకుండా చేయడం ఎవరి తరం కాలేదు.. అహంకారం చూపిన ఆయా పార్టీలు ఈరోజు దీనావస్థలో కొట్టుమిట్టాడుతున్నాయి.

### 10 రోజుల్లో మంత్రివర్గం


తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ నేడు వైఎస్ జగన్మోహన్ రెడ్డితో నూతన ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేయించనుండగా, మరో వారం పది రోజుల్లో మంత్రులతో కూడా పదవీప్రమాణం చేయిస్తామని వైఎస్ జగన్ తెలిపారు.

### తండ్రీకొడుకుల చేతిలో పరాభవం

తెలుగుదేశానికి మొదటి భారీ ఓటమి 2004లో వచ్చింది. వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం 47 సీట్లతో టీడీపీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇప్పుడు వైసీపీ ప్రభంజనంలో కేవలం 23 స్థానాలకే ఆ పార్టీ పరిమితం కావాల్సి వచ్చింది. ఏది ఏమైనా తండ్రీకొడుకుల హయాంలోనే 40 ఏళ్ల రాజకీయ అనుభవశాలి ఓడిపోవడం విధిరాత..

- ఖాన్




Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com